సీనియర్ సిటిజన్స్ సమాజ మార్గదర్శకాలు

జగిత్యాల, డిసెంబర్ 18 : సీనియర్ సిటిజన్లు సమాజ మార్గదర్శకులని కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. కలెక్టర్ ఛాంబర్లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల శాఖ అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో ముద్రించిన 2025 డైరీలను, వృద్ధుల సంరక్షణ చట్టం పిలుపు మాస పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ అయిన తల్లిదండ్రులను విస్మరిస్తే చర్యలు తప్పవన్నారు. హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ కలెక్టర్ ఆధ్వర్యంలో జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి డివిజన్లలో ఆర్డీవోలు వయోధికుల కేసుల సత్వర పరిష్కారంలో రాష్ట్రంలో నంబర్ వన్‌గా నిలిచారని తమ అసోసియేషన్ తరపున కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షుడు పీ హన్మంత రెడ్డి, ఎండీ యాకూబ్, కోశాధికారి వెల్ముల ప్రకాశ్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల అశోక్ రావు, ఎండీ జబ్బార్, ఎండీ ఇక్బాల్, దిండిగాల విఠల్ పాల్గొన్నారు.

డీఈవోకు వినతి

జగిత్యాల, డిసెంబర్ 18 : మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు కోడిగుడ్లు వడ్డించడం సాధ్యం కాదని జిల్లా విద్యాధికారికి బుధవారం రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ నాయకులు వినతిపత్రం అందజేశారు. కోడిగుడ్ల ధరలు బాగా పెరిగాయని, విద్యార్థులకు వడ్డించడం సాధ్యం కాదన్నారు. అంతే తప్ప వేరే ఆలోచన లేదని, వీటిని విద్యార్థులకు అందించలేమని తెలిపారు. జీ శారద, సరస్వతి, గౌతమి, జయశ్రీ, ఏఐటీయూసీ నాయకులు వెన్న మహేశ్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE AT MANCHERIAL

MVOP No. 95 of 2021

Between:
Ane @ Potla Laxmi and others ..Petitioners
AND
Biyyala Venkatesh and others ..Respondents

To
R-4) Tharaalla Ramadevi, D/o Tharalla Mallaiah, Aged: 24 Yrs, Occ: Agriculture, R/o Kapparaopet village of Velgatoor Mandal, Dist: Jagityal.

NOTICE

Whereas the above named petitioner has instituted the above petition against you. The said suit stands posted on: 30-12-2024 for your appearance and answer. Therefore you are hereby directed to present either in person or through advocate, at about 10-30 A.M., before the above said Honourable Court to answer the claim. Failing which, the matter will be heard and determined in your absence set ex-parte.

'By order of the Hon'ble Court'
Date:17-12-2024,
Place: Mancherial
Sd/- **GADDAM SRINIVAS, CH.MOHAN**
Advocates - Mancherial,
Cell No.9440445131

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★**Kunduri Nagendra Babu S/o. Subbarao** (Old Name) H.No: 3-5-35/A, Shanthinagar, Sircilla Town & Mandal, Rajanna Sircilla Dist. my Name was changed to **Kunduru Nagendra Babu, S/o. Subbarao** (New Name)
TTK-0000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

అంబేద్కర్ విగ్రహం ఎదుట నినదిస్తున్న సీఐటీయూ నాయకులు, ఆశ కార్యకర్తలు

జగిత్యాలకు చేరుకున్న 'బస్సు జాత'

- బృందానికి ఘనంగా స్వాగతం పలికిన ఆశ కార్యకర్తలు
- కొత్త బస్టాండ్ వద్ద నుంచి దేవిశ్రీ గార్డెన్ వరకు భారీ ర్యాలీ

జగిత్యాల, డిసెంబర్ 18: ఆశ కార్యకర్తల హక్కుల సాధన కోసం సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన బస్సు జాత బుధవారం జగిత్యాలకు చేరుకున్నది. జిల్లా కేంద్రంలోని బస్సు జాత బృందానికి ఆశ కార్యకర్తలు ఘన స్వాగతంపలికారు. కొత్త బస్టాండ్ నుంచి అంబేద్కర్ చౌరస్తా మీదుగా దేవిశ్రీ గార్డెన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆశ కార్యకర్తల యూనియన్ జిల్లా కార్యదర్శి మమత అధ్యక్షతన జరిగిన సభలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పీ జయలక్ష్మి మాట్లాడారు. ఆశ కార్యకర్తల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఈనెల 15 నుంచి 31 వరకు బస్సుజాత చేపట్టామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమ శ్రమను గుర్తించడం లేదని వాపోయారు. పనికి ప్రతిఫలం లేనందున ఆర్థికంగా నష్టపోతున్నామని ఆవేదన చెందారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రూ.18వేల ఫిక్స్‌డ్ వేతనాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. బస్సు జాత ముగింపు సభ ఈ నెల 31న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద ఉంటుందన్నారు. ఈ సభకు జిల్లా నుంచి పెద్దఎత్తున ఆశ కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఇక్కడ యూనియన్ బృందం నాయకులు అర్ నీలాదేవి, గంగామణి, సాధన, సునీత, పద్మ, బాలమణి, సీఐటీయూ జిల్లా కన్వీనర్ పుప్పాల శ్రీకాంత్, కో-కన్వీనర్లు ఇందూరి సులోచన, కోమటి చంద్రశేఖర్, యూనియన్ జిల్లా నాయకులు దివ్య, పద్మ, వనిత, రాధ, ప్రమిల, దేవిక, వనిత పాల్గొన్నారు.

దేవాదాయ భూములను పరిరక్షించాలి

కలెక్టర్ బీ సత్యప్రసాద్

జగిత్యాల, డిసెంబర్ 18: దేవదాయ భూములను పరిరక్షించాలని కలెక్టర్ బీ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. అటవీ, దేవాదాయ, వక్ఫ్ భూములపై కలెక్టరేట్‌లో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించగా, రెవెన్యూ, అటవీశాఖ ఎండోమెంట్, ఇరిగేషన్, సంబంధిత అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ, వక్ఫ్ భూములకు సంబంధించి ఎలాంటి డిస్ప్యూట్ లేనట్లయితే వాటిని ధరణిలో నమోదు చేయాలని ఆదేశించారు. అటవీ భూముల పరిరక్షణకు కఠిన చర్యలు తీసుకోలన్నారు. దేవాదాయ భూముల పరిరక్షణపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. నిర్దిష్ట గడువులోగా నివేదికలను సమర్పించాలని ఆదేశించారు. ఇక్కడ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బీఎస్ లత, ఆయాశాఖల అధికారులు ఉన్నారు.

జగిత్యాల: సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ బీ సత్యప్రసాద్

పశుగణను త్వరగా పూర్తిచేయాలి

మెట్‌పల్లి రూరల్, డిసెంబర్ 18 : జిల్లాలో చేపడుతున్న అఖిలభారత పశుగణనను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశించారు. మండలంలోని చౌలమద్ది గ్రామంలోని ప్రాథమిక పశువైద్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వ్యాక్సిన్ స్టోరేజ్, వసతులను పరిశీలించారు. ఆర్డీవో శ్రీనివాస్, జిల్లా పశువైద్య పశు సంవర్ధక శాఖ అధికారి మనోహర్, మెట్‌పల్లి సహాయ సంచాలకుడు నరేశ్, స్థానిక పశువైద్యాధికారి మనీషా, డాక్టర్ సంతోష్, సిబ్బంది పాల్గొన్నారు.

పిచ్చిమొక్కలను తొలగించాలి

మండలంలోని వెల్లుల్ల గ్రామంలో పల్లె ప్రకృతివనం, వైకుంటధామాన్ని కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు. వాటిలో పేరుకుపోయిన పిచ్చిమొక్కలను తొలగించాలని అధికారులకు సూచించారు. వైకుంటధామంలో నీటి సదుపాయం కల్పించి, స్నానాల గదులు శుభ్రపర్చాలని సూచించారు. అనంతరం డంపింగ్ యార్డు, కంపోస్టు షెడ్డులను పరిశీలించి, తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలన్నారు. ఆయన వెంట ఆర్డీవో శ్రీనివాస్, ఇన్‌చార్జి ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీవో మహేశ్వర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నారాయణ ఉన్నారు.

కోరుట్ల పశు వైద్యశాల తనిఖీ

కోరుట్ల, డిసెంబర్ 18 : పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ వెటర్నరీ దవాఖానను కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పశు వైద్య సేవలు మరింత పెంచాల్సినవసరం ఉందన్నారు. మేలు జాతి పశువుల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. పాత మున్సిపల్ కార్యాలయంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన ప్రాథమిక పశు వైద్యశాల మొదటి అంతస్తులో ఉండడం.. పశు పోషకుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అనువైన స్థలంలో వైద్యశాల ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఆర్డీవో జివాకర్‌రెడ్డి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి మనోహర్, సహాయ సంచాలకుడు నరేశ్, వెటర్నరీ వైద్యుడు సంతోష్, తహసీల్దార్ కిషన్, తదితరులున్నారు.

బ్రోచర్ల ఆవిష్కరణ

మెట్‌పల్లి, డిసెంబర్ 18: భరతముని జయంతి సందర్భంగా వచ్చే ఫిబ్రవరి 2న మెట్‌పల్లిలో నిర్వహించనున్న ద్విశత పేరిణి నృత్యోత్సవానికి సంబంధించిన బ్రోచర్లను కలెక్టర్ సత్యప్రసాద్ ఆవిష్కరించారు. ఇక్కడ మీనాక్షి నృత్య కళానిలయం నిర్వాహకులు శ్రీవాణి, గంగాధర్, అందె మారుతి బాపూజీ, నరేందర్, జయలక్ష్మి తదితరులు ఉన్నారు.

నాలుగు గేదెలు మృతి..

మల్యాల, డిసెంబర్ 18 : మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన పైడిపెల్లి రవీందర్‌కు చెందిన మూడు గేదెలు, ఒక ఆవు తన పశువుల పాకలో బుధవారం ఉదయం మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. రోజువారీ లాగానే మంగళవారం సాయంత్రం మేత వేసి వెళ్లాడు. బుధవారం ఉదయం పశువుల పాకకు వెళ్లగా, మూడు గేదెలు, ఆవు మృతి చెంది ఉన్నట్లు తెలిపారు. గేదెలు మృతి చెందడంతో మూడు లక్షల రూపాయల వరకు నష్టం వాటిల్లినట్లు తెలిపారు. ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని రవీందర్‌రావు కోరాడు.

పేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

కోరుట్ల, డిసెంబర్ 18: గూడు లేని పేదలకు ప్రభుత్వం ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సీపీఐ జిల్లా నాయకులు చెన్న విశ్వనాథం, సుతారి రాములు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని సీ ప్రభాకర్ భవనం నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు అర్హులైన పేదలకు ఇళ్లు కేటాయించాలని పేదలతో కలిసి ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో జివాకర్‌రెడ్డికి వారు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు సురేశ్, భూమయ్య, మౌలానా, హనుమంతు, దేవదాస్, గణేశ్, రాంబాబు, రాధ, మహేశ్, రామయ్య, సమీర్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి విరాళం అందజేత

కొడిమ్యాల, డిసెంబర్ 18 : మండల కేంద్రంలోని లక్ష్మీవేంకటేశ్వర ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన గడ్డం తిరుపతిరెడ్డి-విజయలక్ష్మి దంపతులు బుధవారం రూ. 50,116 విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి నాగరాజు రమేశ్‌కు అందజేయగా, తిరుపతిరెడ్డి కుటుంబ సభ్యులకు స్వామివారిని దర్శింపజేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు తదితరులున్నారు.

అభివృద్ధికి దాతల..

కోరుట్ల, డిసెంబర్ 18 : పట్టణంలోని అయ్యప్ప, జ్ఞాన సరస్వతీ ఆలయ అభివృద్ధికి పలువురు దాతలు బుధవారం విరాళాలు అందజేశారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన మంచాల రాజలింగం-పద్మావతి దంపతులు రూ. 51,116, దారిశెట్టి రాజేశం-లలిత దంపతులు రూ. 21,116, విరాళంగా అందజేశారు. దాతలను ఆలయ కమిటీ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ సన్మానించారు. ఇక్కడ ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప భక్తులు ఉన్నారు.

పేద కుటుంబాలకు ట్రస్ట్ చేయూత

మారుతీనగర్, డిసెంబర్ 18 : మెట్‌పల్లి పట్టణంలోని శాంతినగర్, దుబ్బవాడలోని నిరుపేద కుటుంబాలకు చెందిన ఇరువురి మహిళల వివాహాలకు బుధవారం మెట్‌పల్లి ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ చేయూత నందించింది. ఈ సందర్భంగా వారి వివాహాలకు పుస్తె, మట్టెలతో పాటు పట్టు చీరెలను అందజేశారు. నిరుపేద కుటుంబాలకు చేయూతనందించిన ట్రస్ట్ సభ్యులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో ట్రస్ట్ అధ్యక్షుడు శ్రీనివాస్, నరేశ్, రఘు, శివ, సన్నీ, రాజేశ్, ప్రశాంత్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

గంగాధర్‌కు ఆర్థిక సాయం

మేడిపల్లి, డిశంబర్ 18 : భీమారం మండలం మన్నెగూడెం గ్రామానికి చెందిన ఆర్ఎంపీ, పీఎంపీ పడాల గంగాధర్ కొంత కాలంగా గాల్ బ్లేడర్, పెద్ద పేగు క్యాన్సర్‌తో కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. ఆయన ఆర్థిక ఇబ్బందులను తెలుసుకున్న ఆర్ఎంపీ, పీఎంపీ సంఘ సభ్యులు రూ .10 వేలు, జీర్ణ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అంగడి ఆనంద్‌కుమార్ రూ. 2 వేలు పడాల గంగాధర్‌కు బుధవారం ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ, పీఎంపీలు కట్కం నరహరి, అందె మహేశ్, కైలాసం, నరేశ్, నాగరాజ్, వేణు, ఇస్మాయిల్, నరసింహాచారి, గణేశ్, నరేశ్, సతీశ్ పాల్గొన్నారు.

కథలాపూర్ ఆరోగ్యకేంద్రం తనిఖీ

కథలాపూర్, డిసెంబర్ 18 : కథలాపూర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి ప్రమోద్‌కుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం సిరికొండ గ్రామంలోని ఆరోగ్య ఉప కేంద్రాన్ని తనిఖీ చేశారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్, వైద్యాధికారులు సింధూజ, రజిత, సూపర్‌వైజర్ శ్రీధర్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

85వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోళ్లు

కోరుట్ల రూరల్, డిసెంబర్ 18 : మండలంలోని 12 గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోళ్లు 85 వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోళ్లు చేసినట్లు ఏపీవో శంకర్ బుధవారం తెలిపారు. మొత్తం 85 వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేయగా, 84 వేల ధాన్యం రైసు మిల్లుల కు తరలించగా, 62 వేల క్వింటాళ్ల ధాన్యం డబ్బులు రైతుల ఖాతాల్లో జమైనట్లు ఆయన వివరించారు.

తాగొచ్చి.. తరుచూ గొడవలు

- విసిగిపోయిన అత్తాకోడళ్లు
- కర్రలతో దాడి చేయడంతో యువకుడి మృతి
- సహకరించిన బామ్మర్దితో సహా ముగ్గురిపై కేసు

కొడిమ్యాల, డిసెంబర్ 18 : తాగుడుకు బానిసైన ఆ యువకుడు నిత్యం ఇంట్లో చేస్తున్న గొడవలతో ఆ అత్తాకోడళ్లు విసిగిపోయారు. నిత్యం రాత్రి తాగొచ్చి గొడవ చేస్తుండడాన్ని చూడలేక ఇద్దరు కలిసి కట్టెతో కొట్టగా.. ఆ యువకుడు మృతి చెందాడు. మల్యాల సీఐ నీలం రవి తెలిపిన వివరాల ప్రకారం.. పూడూర్ గ్రామానికి చెందిన పెద్ది రాజశేఖర్(33)కు రామడుగు మండలం దేశరాజుపల్లికి చెందిన మేనమర్దలు నర్మదతో కొన్నేండ్ల క్రితం వివాహం కాగా, వీరికి కూతురు, కొడుకు ఉన్నారు. రాజశేఖర్ వ్యవసాయం చేసేవాడు. ఇటీవల ఓ ట్రాక్టర్ కొనుగోలు చేశాడు. కొద్ది రోజులుగా తాగుడుకు బానిసై.. ఇంట్లో గొడవ చేస్తున్నాడు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి ఇంటికి తాగొచ్చి గొడవకు దిగాడు. ఎంత చెప్పినా వినకపోవడంతో తల్లి కొమురవ్వ చేతిలో ఉన్న చేతికర్రతో అత్తాకోడళ్లు కొట్టారు. ఈ విషయాన్ని నర్మద తన తమ్ముడు కడారి మహేందర్‌కు ఫోన్‌లో చెప్పగా, ఆయన వెంటనే పూడూర్‌కు వచ్చాడు. తీవ్ర గాయాలతో ఉన్న రాజశేఖర్‌ను బాత్‌రూమ్‌లో వేసి.. డోర్‌పెట్టి బయట గడియపెట్టారు. బుధవారం తెల్లవారుజామున చూసేసరికి రాజశేఖర్ మృతిచెందిఉన్నాడు. రాజశేఖర్ తండ్రి మల్లయ్య ఫిర్యాదు మేరకు కొమురవ్వ, నర్మద, మహేందర్‌పై కేసు నమోదు చేశామని సీఐ రవి, ఎస్ఐ సందీప్ తెలిపారు.

రాజశేఖర్ (ఫైల్)

పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపొందించాలి

పెగడపల్లి, డిసెంబర్ 18 : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంపొందించడంతో పాటు, వారికి అర్థమయ్యేలా విద్యా బోధన కొసాగించాలని మండల విద్యాధికారి సులోచన ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం పెగడపల్లి విద్యావనరుల కేంద్రంలో పాఠశాల సముదాయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ, మండలంలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య చాలా తక్కువగా ఉందని, కొన్ని పాఠశాలల్లో సింగిల్ డిజిట్‌లో ఉండడం చాలా బాధాకరమని, ఉపాధ్యాయులు విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలన్నారు. కాంప్లెక్స్ హెచ్ఎం లలిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎస్‌బీఐ బీమా చెక్కు అందజేత

సారంగాపూర్, డిసెంబర్ 18 : మండలంలోని పెంబట్లకు చెందిన రాజ్‌కుమార్ జ్వరంతో మృతి చెందగా, బాధిత కుటుంబానికి రూ. 5 లక్షల చెక్కును ఎస్‌బీఐ లైఫ్ డివిజన్ మేనేజర్ మూల అనిల్, టెరిటరీ మేనేజర్ భారతం రాజేశ్ కుమార్ బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో రాజ్ కుమార్ రెండేళ్ల క్రితం స్మార్ట్ స్కాలర్ ప్లాన్‌లో ఆరు నెలలకు ఒక సారి రూ.25 వేల చొప్పున చెల్లించి పాలసీ తీసుకున్నారన్నారు. ఆయనకు జ్వరం రావడంతో మృతి చెందడంతో ఆయన భార్యకు రూ.5 లక్షల చెక్కును అందజేశామని, వచ్చే సంవత్సరం నుంచి చెల్లించాల్సిన ప్రీమియంను ఎస్‌బీఐ లైఫ్ కంపెనీ కడుతుందని మెచ్యూరిటీ యాథావిధిగా మళ్లీ కంపెని రూ.15 లక్షల వరకు చెల్లిస్తుందని తెలిపారు. ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ ఆర్థిక సలహాదారుడు తిరుపతి, లక్ష్మణ్, స్వామి పాల్గొన్నారు.

'భేటీ బచావో.. భేటీ పడావో'పై అవగాహన

జగిత్యాల రూరల్, డిసెంబర్ 18 : మండలంలోని జాబితాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మహిళా సాధికారత ఆధ్వర్యంలో 'భేటీ బచావో.. భేటీ పడావో' కార్యక్రమంపై అవగాహన కల్పించారు. హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ సభ్యురాలు సౌజన్య అవగాహన కల్పించారు. నవత మహిళా గ్రామైక్య సంఘ వీవోఏ లలిత, మహిళలు, సాధికారత బృందం సభ్యులు స్వప్న, హేమశ్రీ, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి చెస్‌పోటీలకు వెల్లుల్ల విద్యార్థి

మెట్‌పల్లి రూరల్, డిసెంబర్ 18 : మండలంలోని వెల్లుళ్ల జడ్పీహెచ్ఎస్‌కు చెందిన పదో తరగతి విద్యార్థి సీహెచ్ మణిచరణ్ రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఎంపికయ్యాడు. సీఎం క్రీడా కప్ పోటీల్లో భాగంగా ఇటీవల జిల్లా స్థాయిలో జరిగిన చెస్ పోటీల్లో మణిచరణ్ ద్వితీయ స్థానంలో నిలిచాడు. గ్రామంలోని 'ప్రయోగిల్లు'లో ప్రతిరోజూ చెస్ సాధన చేస్తున్న మణిచరణ్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడంపై పలువురు అభినందనలు తెలిపారు.

మణిచరణ్

టాలెంట్ పరీక్షలో సారంగాపూర్ విద్యార్థి ప్రతిభ

సారంగాపూర్, డిసెంబర్ 18: ఇల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించిన జిల్లా స్థాయి జీవశాస్త్ర టాలెంట్ పరీక్షలో సారంగాపూర్ ఉన్నత పాఠశాలకు చెందిన అల్లెపు రాజవర్ధన్ అనే విద్యార్థి ద్వితీయ స్థానం పొంది రాష్ట్ర స్థాయి బయోలజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్‌కు ఎంపికయ్యాడు. కాగా, మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కిశోర్, పాఠశాల ఉపాధ్యాయులు రాజవర్ధన్‌ను అభినందించారు.

బహుమతి అందుకుంటున్న రాజవర్ధన్

ఇందిరమ్మ ఇండ్ల సర్వే

కోరుట్ల రూరల్, డిసెంబర్ 18 : మండలంలోని అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే బుధవారం కొనసాగింది. ఈ మేరకు ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు అర్హులైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వివరాలను నమోదు చేసుకుంటున్నారు. ఇందిరమ్మ ఇండ్లను సర్వేను ఎంపీడీవో వొదెల రామకృష్ణ పరిశీలించి, కార్యదర్శులకు పలు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

సారంగాపూర్, డిసెంబర్ 18: మండల కేంద్రం శివారులోని అటవీ ప్రాంతంలో ప్రధాన రహదారిపై బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో బట్టపెల్లి గ్రామానికి చెందిన దాసరి సునిల్ తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాల నుంచి బైక్‌పై బట్టపెల్లికి వెళ్తుండగా బైక్ ప్రమాదవశాత్తు డివైడర్‌ను ఢీ కొట్టాడు. దీంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు చికిత్స కోసం జగిత్యాల ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

ఒకరి బలవన్మరణం

మేడిపల్లి, డిసెంబర్ 18 : కొండాపూర్ గ్రామానికి చెందిన కుత్తాల నరేశ్(39)-లత దంపతులకు ముగ్గురు సంతానం. నరేశ్ తండ్రికి, భార్యకు ఆరోగ్యం బాగా లేకపోవడంతో అప్పుచేసి వైద్యం చేయించాడు. వారికోసం చేసిన అప్పు తీర్చలేక మానసికంగా బాధపడేవాడు. ఈ క్రమంలో మనస్తాపం చెంది రెండురోజుల క్రితం పురుగుల మందు తాగాడు. కుటుంబసభ్యులు గమనించి జగిత్యాల ప్రభుత్వ దవాఖానకు తరలించగా, చికిత్సపొందుతూ బుధవారం మృతి చెందాడు. నరేశ్ భార్య లత ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ శ్యామ్‌రాజ్ తెలిపారు.

ట్రాక్టర్ బ్యాటరీలు చోరీ

కథలాపూర్, డిసెంబర్ 18 : మండలంలోని తాండ్ర్యాల గ్రామంలో ట్రాక్టర్ల బ్యాటరీలను దొంగలు ఎత్తుకెళ్లినట్లు గ్రామస్తులు బుధవారం తెలిపారు. గ్రామంలోని ఇట్టెడి గంగారెడ్డి, గడ్డం జలేందర్ రెడ్డి ట్రాక్టర్లకు చెందిన బ్యాటరీలను దొంగలు చోరీ చేశారని గ్రామస్తులు తెలిపారు. బ్యాటరీల దొంగతనంతో రూ. 15 వేలు నష్టపోయినట్లు బాధితులు పేర్కొన్నారు.

9వ రోజుకు చేరిన నిరవధిక సమ్మె

జగిత్యాల, డిసెంబర్ 18 : జిల్లా సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం 9వ రోజుకు చేరుకుంది. విద్యా వ్యవస్థ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులం దరినీ విద్యా వ్యవస్థలో విలీనం చేసి, రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా శాఖ సమగ్ర శిక్షా అధ్యక్షుడు నారాయణ, జనరల్ సెక్రటరీ రవీందర్, కోశాధికారి రవి, ఫారూక్, జిల్లా కమిటీ సభ్యులు, తదితరులు ఉన్నారు.

పవర్ లిఫ్టింగ్ పోటీల్లో మోడల్ స్కూల్ విద్యార్థి ప్రతిభ

ధర్మపురి, డిసెంబర్ 18: నేషనల్ ఫెడరేషన్ కప్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్ పోటీలు బుధవారం ఢిల్లీలో నిర్వహించగా, మండలంలోని మగ్గిడి మోడల్ స్కూల్ విద్యార్థిని భూక్యా శ్రావణి తెలంగాణ ప్రతినిధిగా పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపి కాంస్య పతకం సాధించింది. ఈ సందర్భంగా ఆమెను మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పద్మ, వైస్ ప్రిన్సిపాల్ మహేశ్, పీడీ రాజేందర్ అభినందించారు.

అంబేద్కర్ యూత్ నూతన కార్యవర్గం ఎన్నిక

మల్లాపూర్, డిసెంబర్ 18 : మండలకేంద్రంలో నూతనంగా అంబేద్కర్ యూత్ నూతన కార్యవర్గాన్ని ఆ సంఘం సభ్యులు బుధవారం నిర్వహించిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ప్రకటించారు. అధ్యక్షుడిగా పులేరి రాము, ఉపాధ్యక్షుడిగా నల్ల లక్ష్మి, ప్రధానకార్యదర్శిగా భూరం వంశీ, కోశాధికారిగా పెద్దిరెడ్డి లక్ష్మణ్, సహాయ కార్యదర్శిగా ఆకుతోట నర్సయ్యతో పాటు, పలువురు కార్యవర్గ సభ్యులనునియమించినట్లు పేర్కొన్నారు.

కోర్టు డ్యూటీ కానిస్టేబుల్ సస్పెండ్

జగిత్యాల కలెక్టరేట్, డిసెంబర్ 18 : విధుల్లో అలసత్వం, నిర్లక్ష్యం వహించిన కోర్టు డ్యూటీ కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేస్తూ ఎస్పీ అశోక్‌కుమార్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. ఇటీవల జరిగిన లోక్‌అదాలత్‌లో ఓ కేసులో ఇరుపక్షాలను రాజీ కుదిర్చే క్రమంలో ఫిర్యాదుదారిని బదులుగా అతడి కొడుకును కోర్టులో చూపి కేసును రాజీ కుదిర్చారని, తన ప్రమేయ